# విజ్ఞత కోల్పోతున్న కోర్టులు

మ్మెలలో కోర్టులు జోక్యం చేసుకోవడం తగునా అన్న చర్చ మన జోరుగా సాగుతున్నది. జూనియర్ డాక్టర్ల సమ్మె విషయంలోనూ టి.సి. సమ్మె విషయంలోనూ హైకోర్టు జోక్యం చేసుకున్న వైనం ఈ కు దారి తీసింది.

కోర్టులు జోక్యం చేసుకోవచ్చునా అనేది ప్రశ్న కాదు. ఏ దశలో కోవచ్చు, ఏ రూపంలో చేసుకోవచ్చు అనేది ప్రశ్న. ప్రజా జీవితం తీవ్ర ప్రభావం వేయగల రంగంలో సమ్మె చాలా కాలం కొనసాగుతూ , ఇటు సమ్మెకారులుగానీ, అటు యాజమాన్యం లేక ప్రభుత్వం పట్టువిడుపు లేకుండా నడుచుకుంటూ వుంటే, ఇద్దరినీ ఒక దగ్గరకు కు కోసం, పరిష్కారం దిశగా వారిపైన ఒత్తిడి పెట్టడం కోసం కోర్టులు ం చేసుకోవచ్చు. అది పారిశ్రామిక రంగం అయితే చట్టమే వివాద ష్కార బాధ్యత కోర్టుపైన పెడుతుంది. ప్రభుత్వం ఆ బాధ్యతను కోర్టుకు గించి వివాదాన్ని కోర్టు పరిధిలోకి తేవచ్చు.

నీ ఇప్పుడు జరుగుతున్నది అది కాదు. సమ్మె మొదలయిన రే హైకోర్టు రంగంలోకి దిగుతున్నది. సమస్య పరిష్కారం అయితే తుంది, కాకపోతే పోతుంది - కానీ సమ్మె మాత్రం చేయడానికి లేదు అంటున్నది. ఇది సబబేనా అన్నది ఈ రోజు చర్చకొస్తున్న ప్రశ్న. మన హైకోర్టులో మాత్రమే జరుగుతున్న ప్రహసనం కాదు. కలకత్తా ర్టు జడ్జి ఒకాయన ఆ మధ్య కోర్టుకో, మరెక్కడికో కారులో పోతూ ఊరేగింపులో చిక్కుకుని చికాకు పడి 'బెంచి' ఎక్కిన తదుపరి తానే సు కల్పించుకొని నగరంలో ఊరేగింపులను నిషేధించిన వైనం ం. కేరళ హైకోర్టు ఒకసారి కాదు పలుమార్లు రాజకీయ పార్టీలు బంద్‌లు నిషిద్ధం అంటూ ఆర్డర్లు జారీ చేసిన వైనాన్ని చూశాం.

ఉపాటి అసహనం చాలా మందిలో లేకపోలేదు గానీ దానికి ల రూపం ఇచ్చే అధికారం అందరికీ లేదు. తమకు వుందికదా జడ్జీలు ఆర్డర్లు జారీ చేస్తున్నారు. వీటిలో కొన్ని అమలు కావు. లో ఊరేగింపులు నిషేధించడం బ్రహ్మదేవుడి తరం కూడా కాదు. వస్తే పది మందిని కూడ గట్టి నినాదిలిచ్చుకుంటూ రోడ్డెక్కటం లీల రాజకీయ నైజం. భారత్‌లోని బెంగాలీలు నిరవధిక పక్ష" పాలనలో కొంచె మెత్తబడ్డారు గానీ పొరుగున వున్న దేశ్‌ను చూస్తే ఈ విషయం ఇంకా స్పష్టంగా అర్థం అవుతుంది.

ఈ బంద్‌ల మాటకొస్తే, బంద్ ప్రకటించడం రాజ్యాంగ విరుద్ధమని టు ప్రకటించడం మొదలు పెట్టి దశాబ్దం కావస్తున్నా బంద్‌లు తూనే వున్నాయి. వేరే దేని గురించి కాకున్నా తమ పరువు గురించి కు ఖయాల్ వున్నా ఆచరణయోగ్యం కాని ఇటువంటి జోక్యానికి దూరం ఉందురు. సమ్మెల విషయంలో మన హైకోర్టు జోక్యం కథ కూడా ఇంతకంటే భిన్నంగా వుండబోదు. భద్రమైన ఉద్యోగాలు చేసి భద్రంగా బతకవలసిన డాక్టర్లు కొంచెం భయపడ్డారేమోగానీ, ఆర్.టి.సి. కార్మికుల విషయం అంత సులభంగా వుండబోదు. ఇక రేపు ఆటో రిక్షా డ్రైవర్లో, సింగరేణి కార్మికులో సమ్మె చేసినప్పుడు హైకోర్టు ఇదే రకంగా వ్యవహరించినట్టయితే 'ఏం చేసుకుంటావో చేసుకోపో' అనే అవకాశం ఉంది.

## కె. బాలగోపాల్

అయినప్పటికీ కోర్టు వైఖరిలోని విజ్ఞత గురించి మాట్లాడుకోవడం అవసరం. కోర్టు రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలి కాబట్టి రాజ్యాంగం పరిధిలోనే మాట్లాడుకుందాం. భారత రాజ్యాంగం పాశ్చాత్య నమూనా లిబరల్ డెమోక్రసీని దేశ రాజకీయ వ్యవస్థగా నిర్దేశించింది. ఈ వ్యవస్థలో ప్రజలు ఓట్లేసి మెజారిటీగా ఎన్నుకున్న పార్టీ రాజ్యాంగానికి లోబడి చట్టాల పరిధిలో పరిపాలిస్తుంది. ఆ పాలన చట్టాన్నీ రాజ్యాంగాన్నీ అతిక్రమించినట్లయితే కోర్టులు నిలువరిస్తాయి. అయితే ఆ పరిధిలో ప్రభుత్వాలకు విధాన నిర్ణయంలో స్వేచ్ఛ వుంటుంది. ప్రజలు ఆ విధానాలకు ప్రభావితం చేయడానికి విమర్శ పెట్టే స్వేచ్ఛ, ప్రత్యామ్నాయాలను ప్రచారంలో పెట్టే స్వేచ్ఛ కలిగి వుంటారు.

వివిధ రూపాల ఆందోళనలు ఈ స్వేచ్ఛలో భాగమేనని లిబరల్ డెమోక్రసీ గుర్తించింది. ప్రజల జోక్యాన్ని ఓట్లకూ, కోర్టులో కేసులకూ, పత్రికలలో వ్యాసాలకూ, మీటింగులలో ఉపన్యాసాలకూ పరిమితం చేయజాలమనీ ప్రభుత్వం పైన ఒత్తిడి పెట్టే ఆందోళనలు కూడా అందులో భాగమేననీ పాశ్చాత్య ప్రజాస్వామ్య భావన ఎన్నడో గుర్తించింది. సమ్మెలో, ఊరేగింపులో, బంద్‌లో, రాస్తారోకోలో, ధర్నాలో దీని వివిధ రూపాలు. రాజ్యాంగానికి లోబడి విషయ నిర్ణయం చేయవలసిన న్యాయస్థానాలు వీటిని నిషిద్ధమని భావించడానికి వీలులేదు.

సామాజిక, రాజకీయ విషయాలలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోదలచుకున్నప్పుడు దానికి తగిన విషయ పరిజ్ఞానం పొందడం అవసరం. అది న్యాయమూర్తులకు వృత్తిరీత్యా వచ్చేది కాదు. ప్రయత్న పూర్వకంగా నేర్చుకోవాలి. ఆ ప్రయత్నం పెద్దగా చేయకుంటే అనేక సామాజిక, రాజకీయ విషయాలలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడం జరుగుతున్నది. ఉదాహరణకు నర్మదా కేసు తీర్పులో భారీ ప్రాజెక్టుల మంచి చెడుల గురించి, నిర్వాసితుల స్థితి గతుల గురించి సుప్రీం కోర్టు చాలా నేలబారు వ్యాఖ్యలు చేసింది. ఆ విషయంలో జరిగిన పరిశోధన గురించిగానీ చర్చ గురించి గానీ ఏమీ తెలియకుండా అభిప్రాయాలు ప్రకటించేసింది.

అజ్ఞానానికి అసహనం కూడా తరచుగా తోడవుతున్నది. ముఖ్యంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామంటూనే ప్రజాస్వామ్యం పట్ల అసహనం ప్రదర్శించే వైఖరి బాగా ప్రబలింది. ఇది అంతటా వున్నదిగానీ న్యాయస్థానాలలో వుండడం ప్రమాదకరం. ఎందుకంటే తాఖీదులు జారీ చేసి, వాటిని పాటించకపోతే ఖైదు చేసే అధికారం న్యాయస్థానాలకు వుంది కాబట్టి. చేతిలో దండనాధికారం వున్నవారిలో సహనం ఎక్కువ వుండాలి. సమగ్ర దృష్టి, విషయ పరిజ్ఞానం వుండాలి.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపైన ఒత్తిడి పెట్టడానికి వివిధ వర్గాలు ఒక హక్కులాగా ప్రయోగించే ఆందోళన రూపాలు తరచుగా ఇతరులలో అసహనాన్ని కలిగిస్తాయి. మనం ఒక పని మీద అర్జంటుగా వెళ్తున్నప్పుడు ఎవరైనా రోడ్డు మీద రాస్తారోకో చేస్తుంటే కోపం వస్తుంది. మనం ఊరికి పోవలసి వున్న రోజునే ఆర్.టి.సి. వాళ్లు సమ్మె చేస్తేనూ కోపం వస్తుంది. ఇది సహజమే కానీ, ఈ కోపం, లేక అసహనమే ఆ ఆందోళనకు సంబంధించిన తప్పొప్పుల నిర్ణయానికి ప్రాతిపదిక కావడం న్యాయం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే వారందరూ ఒకరి హక్కుల వినియోగం వల్ల మరొకరికి రాగల ఇబ్బందుల విషయంలో సహనం నేర్చుకోవడం అవసరం. దానిని ప్రజాస్వామ్య భావనలో అంతర్భాగమైన విషయంగా గుర్తించడం అవసరం.

న్యాయస్థానాలు ఈ విషయాన్ని గ్రహిస్తున్నాయా? లేకపోతే రోడ్డున పోయే సగటు పాదచారి రాస్తారోకో పట్ల ప్రదర్శించే అసహనాన్నే న్యాయ నిర్ణయానికి ప్రాతిపదిక చేసుకుంటున్నాయా? రెండవదే జరుగుతున్నది. ఇది ప్రజాస్వామ్యానికి ఎంత మాత్రం మేలు చేసే వైఖరి కాదు.

దీని అర్థం ఆందోళన చేసే హక్కుకు ఏ పరిధీ, పరిమితీ ఉండవని కాదు. ఆందోళన రూపాల న్యాయబద్ధతను గుర్తిస్తూ, వాటివల్ల ఇతరుల హక్కులకు కలగగల హానిని దృష్టిలో వుంచుకొని హేతుబద్ధమైన పరిమితులు పెట్టడంలో తప్పులేదు. చట్టంలో ఇప్పటికే అటువంటి పరిమితులున్నాయి. అవన్నీ హేతుబద్ధమైనవేనా అనే చర్చలోకి ఇప్పుడు పోవద్దుగానీ, చట్టం కొన్ని పరిమితులను గుర్తించిన మాట వాస్తవం. చట్టంతో నిమిత్తం లేకుండా ఆందోళనకారులే నూటికి తొంబై సందర్భాలలో స్వీయ క్రమశిక్షణ పాటిస్తుంటారు. పాటించని సందర్భాలలో ఆ తప్పంతా వారిదేనా లేక న్యాయబద్ధమైన డిమాండ్లకు స్పందించని వైరిపక్షానిదా అనేది కూడా చూడవలసి వుంటుంది.

తాను జోక్యం చేసుకోక తప్పని స్థితి వచ్చిందని కోర్టు భావించినప్పుడు ఇవన్నీ చూసి ఆందోళనను నిషేధించే పద్ధతిలో కాకుండా సమస్యను పరిష్కరించే పద్ధతిలో వ్యవహరించాలి. ప్రజల హక్కులను కాపాడే పేరిట మొదలయ్యే జోక్యం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే రూపం తీసుకోకూడదు. ✪